
# మౌనరాగం

"హలో! రాంగ్ నెంబర్ ప్లీజ్ అంటూ ఫోన్ పెట్టే-శాడు రాధాకృష్ణ అతని భార్య కిరణ్మయి భర్త దగ్గర కొస్తూ 'ఎవరండీ' మళ్ళీ భారతేనా ఫోన్ చేసింది" అంది

'ఆ ! భారతికి వేరే పనేం లేదనుకున్నావా నీలాగ' అన్నాడు చిరాగ్గా రాధాకృష్ణ

"గుమ్మడికాయల దొంగంటే భుజం తడుము-కున్నట్టు ఆమె పేరెత్తితే అంత చిరా కెందుకో" అంది ఆమె మాట పూర్తి కావడం చెంప చెళ్ళు మనడం ఏక కాలంలో జరిగి పోయాయి

కిరణ్మయి కళ్ళంట నీరు గ్రక్కుకుంటూ లో నికెళ్ళి-పోతూ గడప దాటి వెనక్కి తిరిగి " మీ కిష్టం




మంతెన సూర్య
నారాయణ రాజు

## గార్ధభం :

ప్రేమించడం పీడివంతుట
పెండ్లి నిర్ణయం అమ్మ నాన్నలదట.
మీసం వుంటే మాత్రం ఏమిటి లాభం
స్వంత నిర్ణయం ఇసుమంతైనా లేని
గార్ధభం!

**ఎన్. ఏ. ఆర్. సత్యనారాయణమూర్తి**

లేనప్పుడు నన్నెందుకు కట్టుకున్నారు దాన్నే పెళ్ళి చేసుకుని ఊరేగలేకపోయారా కట్నం కోసం ఒకరు, ప్రేమ కోసం మరొకరు కాబోలు అంటూ చక్కాపోయింది

రాధాకృష్ణ కుర్చీలో కూర్చుని నొసటిని భారంగా రుద్దుకుంటూ సిగరెట్ వెలిగించాడు అసలు భారతి ఈ రోజు ఫోన్ చెయ్యనే లేదు తన బార్యకు భారతి తన మరువురాని ప్రియురాలని తెలుసు అసలు ఆ విషయం తెలియడానికి తన చెల్లెలు నళిని కారకురాలు అప్పటిదాకా సాఫీగా సాగిపోయే రాధాకృష్ణ కిరణ్మయిల సంసారం అతని పాత కధ వెలికి రావడంతో సంసారంలో చిచ్చు రేగింది

ఆ నాటినుంచీ ఇద్దరూ ఎడమొగం పెడ మొగం వేసుకు తిరుగుతున్నారు కిరణ్మయి తల్లీ తండ్రులు లేని పిల్ల ఆమె తాతగారింటిలోనే పెరిగింది బి ఎ పూర్తి చేసింది పెద్దాళ్ళు కుదిర్చిన పెళ్ళే చేసుకుంది పెళ్ళయిన కొన్నాళ్ళకు గాని భారతి అనే తన క్లాస్‌మేట్‌ను భర్త లోగడ గాఢంగా ప్రేమించాడని నళిని ద్వారా తెలుసుకుంది

కిరణ్మయికి అత్తింటి బంధువులను మర్యాద చేయడం తెలీదు ఫ్రీ బర్డ్‌గా బామ్మ చేతిలో పెరిగింది మాటల్లో మార్దవం లేదు పై పెచ్చు పెడసరంగామాట్లాడుతుంది రాధాకృష్ణ చెల్లెలు నళినికి కిరణ్మయి పద్ధతులేమీ నచ్చవు ప్రతీ చిన్న విషయానికీ భారతే మా వదినైతే అన్నయ్య ఎంత అదృష్టవంతుడయ్యుండేవాడోనని అంటూండేది దానితో కిరణ్మయి భర్త మీద ద్వేషం పెంచుకుని సంసారం దుఃఖ సాగరం చేసుకో సాగింది

రాధాకృష్ణ భోజనం చేసి ఆఫీసు కెళ్ళిపోయాడు పోన్ రింగయితే ఎత్తింది కిరణ్మయి హల్లో! భారతి గారేనా అనేసింది అప్రయత్నంగా ఆవలి గొంతు సంతోషంగా అరె! నా గొంతెలా గుర్తు పట్టారు" అంది భారతి

ఏం తల్లీ! నీ పుణ్యమా అంటూ మా సంసారం యిప్పటికే సగం నాశన మయ్యింది ఇంకేం మిగిలిందని మళ్ళీ ఫోన్ చెసావు అంది కిరణ్మయి ఆవలి గొంతు ఏడుస్తున్నట్టు వినిపించి "ఏమిటి ఏడుస్తున్నట్టున్నారు సారీ! అయినా నే నన్నదాన్లో తప్పేముంది చెప్పండి మీమీద మనస్సుంటే ఆయన మిమ్మల్నే చేసుకొని ఉండాల్సింది మధ్యలో నా గొంతు కొయ్యడ మెందుకు అంది కిరణ్మయి

ఏమండీ! విషయం తెలీకుండా ఎందుకు మిమ్మల్ని మీరు కించపరుచుకుంటూ ఎదుటి వాళ్ళ హృదయం గాయ పరుస్తారు అసలు రాధాకృష్ణగారి గురించి మీకేమీ తెలిసినట్టు లేదు" అంది భారతి

షటప్! ఆయన గురించి నీ నోటి ద్వారా వినాల్సిన అవుసరం నాకు లేదు మీ యిద్దరిదీ ప్రేమ కథనో, అది చాలా పవిత్రమైందనో లేక ఆయన దేవుడనో నువ్వు చెప్పొచ్చు అది విని నమ్మేటంత మూర్ఖురాల్ని కాను రాధాకృష్ణతో కాపురం చేసే నాకన్నా నీకే ఎక్కువ తెలుసు నన్న మాట అంటూ ఫోన్ పెట్టేసింది

ఆఫీసు నుండి తిరిగి వస్తూనే రాధాకృష్ణ కిరణ్మయితో 'త్వరగా తెములు భారతి తన యింటికి మనల్ని టీకి రమ్మని పిలిచింది అన్నాడు

నేను రాను' అంది ఏమాత్రం తడుముకోకుండా

ఎందుకు రావు ఆమె నీ లాంటి మూర్ఖురాలు కాదులే! ఫోన్లో అన్ని మాటలన్నా విని తేలిగ్గా నవ్వేసే వ్యక్తి అన్నాడు రాధాకృష్ణ

ఓహో! అలాగయితే నామీద రిపోర్టు చేసిందన్న మాట తమరికి' అంది

నోరు మూసుకుని వెంటనే బయల్దేరు రానని గింజుకున్నా వదిలేది లేదు మీ తాతయ్య బామ్మ యిద్దరూ అక్కడి కొచ్చారు అన్నాడు

తాతయ్య బామ్మ అనేటప్పటికి ఆమెకు ప్రాణం లేచి వచ్చినట్టై త్వరగా డ్రసు చేంజ్ చేసుకుని భర్తతో బాటు వెళ్ళడానికి రడీ అయ్యింది మోటర్ సైకిల్ స్టార్టు చేసాడు రాధాకృష్ణ బుద్ధిగా తనూ ఎక్కి బేక్‌న కూర్చుంది రాధాకృష్ణ నడుం గట్టిగా పట్టుకో బ్రేక్ వేస్తే పడతావు" అన్నాడు

మరేం ఫరవాలేదు మీరు పోనీయండి అంది

మోటర్ సైకిల్ ఆగిన శబ్దం విని భారతి వీధిలో కొచ్చి భార్యా భర్తలిద్దర్నీ సాదరంగా లోని కాహ్వానించింది లోపల తన తాతగారు, బామ్మ కూర్చుని వున్నారు వాళ్ళని చూడగానే కిరణ్మయికి కంట నీరు పెల్లుబికి వచ్చేసింది వెంటనే తమాయించుకుని దానిని పైకి రానీయకుండా చీర కొంగుతో ఒత్తుకుంది బామ్మ ప్రక్కగా కూర్చుంది ఎంత సేపైనా తాతగారు బామ్మా తనను పలకరించక పోవడంతో తాను భూమి లోనికి కృంగి పోతున్నట్టు అనిపించింది

భారతి టిఫిన్, టీ అందరికీ యిచ్చింది అందరూ వాటిని తీసుకున్నారు కొంత సేపు అందరిమధ్యా నిశ్శబ్దం రాజ్యమేలింది భారతి అన్నగారు డాక్టర్ రఘులోని కొస్తూ అందర్నీ విష్ చేసాడు భారతి అన్నగారికి టీ యిచ్చింది కిరణ్మయి అందరి ముందూ తనకేదో అవమానం జరుగుతున్నట్టు ఊహించింది లేచి వెళ్ళిపోవాలనుకుంది కాని అది సభ్యత కాదనుకుని భర్త వైపు చూసింది తన బాధ అతడైనా కనీసం అర్థం చేసుకుంటాడేమోనని రాధాకృష్ణ బారతి వైపే చూస్తూ వుండిపోయాడు

రఘు చెల్లెలు భారతిని సంభోధిస్తూ అమ్మా! రాధాకృష్ణ నిన్నూ, నీ రోగాన్ని చూడలేక లోలోన ఎంత కుమిలిపోతున్నాడో తెలుసా! అతను ఆఫీసు నుండి ఆస్పత్రికి ఫోన్ చెయ్యని రోజు లేదనుకో నువ్వు అన్నీ తెలిసినదానివి ఫిలాసఫీ పోస్టు గ్రాడ్యుయేట్‌వీ నీకు నేను ఏం చెప్పడానికీ సరిపోను జీవిత మనేది ఒక గేమ్ అంతే' అంటుండగానే అతని గొంతు బొంగరు పోయింది భారతి కళ్ళంట నీరు సెలయేరుల్లా ప్రవహించ సాగింది కిరణ్మయికి అక్కడి పరిస్థితి అంతా అగమ్య గోచరంగా వుంది డాక్టర్ రఘు ఆమెకు ఇంజక్షన్ చేసి బోజనానికి పెందరాళే వచ్చేస్తానని చెప్పి వెళ్ళిపోయాడు రాధాకృష్ణ అతనిని సాగనంపి తిరిగొస్తూ భార్యతో "ఇంటి కెళ్ళిపోదామా అన్నాడు కిరణ్మయి

మరి మా తాతయ్య బామ్మా" అంది

'మేము రాము తల్లీ! మనవరాలు ఎంతో తెలివైందనుకునే వాళ్ళం నిన్నటిదాకా నువ్వు వడఘూళువులా రోగ గ్రస్తురాలైన భారతిమీదా నీ భర్త మీదా లేని పోని అపోహలు పెంచుకుని జీవితాన్ని నరకప్రాయం చేసుకున్నావు భారతి నిజంగా నీ పాలిట దేవతే అన్నారు కిరణ్మయి ఆ మాటతో ఖంగు తింది వీళ్ళందరికీ పిచ్చి పట్టిందా! భారతిని ఎందుకు పొగడుతున్నారు ఆమెలో ఉన్న ప్రత్యేకత ఏమిటి? అందరూ ఆమె తరఫున వకాల్తా తీసుకున్నారా! అనే ప్రశ్నలు తనని వేధించగా లేచి నిలబడింది

బామ్మా తాతయ్య తనతో ఒకమాట కూడా మళ్ళీ మాట్లాడకుండా రాధాకృష్ణతో చెప్పి రిక్షా ఎక్కి వెళ్ళిపోయారు ఆమెకు తల కొట్టేసినట్లయింది వెళ్ళబోయే తనకు భారతి నొసట కుంకుమ దిద్దుతూ 'చెల్లీ! నీ సంసారంలో నేను చిచ్చు రగిలించాననుకుంటున్నావు కదూ! రాధాకృష్ణా నేనూ ప్రేమికులం మాత్రమే! పురాణాల్లో నువ్వు రాధాకృష్ణుల కధ వినే వుంటావు అందులో రాధకీ కృష్ణుడికీ పెళ్ళయినట్టు ఎక్కడన్నా విన్నావా? మా అనుబంధమూ అంతే" అంది

ఇంటికి రాగానే భర్తను "ఆమెకు వచ్చిన రోగ మేమిటని" అడిగింది రాధాకృష్ణ అశ్రుపూరిత నయనాలతో "కేన్సర్ అన్నాడు ఆ తర్వాత గాని భారతి మంచితనం తన కోసం రాధాకృష్ణని సంసార విషయమ్మై మందలించడం లాంటి విషయాలు బయట పడలేదు తన తప్పు తాను తెలుసుకునేటప్పటికే భారతి ఈ అనంత వాయుల్లో తన ప్రాణ వాయువును లీనం చేసింది అప్పటికి కిరణ్మయికి జ్ఞానోదయ మయ్యింది తనకు వివాహ యోగ్యత లేదని రాధాకృష్ణకు చెప్పి కిరణ్మయితో పెళ్ళి జరిపించిందీ ఆమేనని తెలిసి కుమిలి పోయింది □